



# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 20 | సెప్టెంబర్ | 2026 | పేజీలు 6 | www.manamepaper.com




## శాకంబరీ అలంకరణలో
# గణేశుడు..

మేళ్లచెరువు సెప్టెంబర్ 19 మనం న్యూస్ : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలలో శాకంబరీ అలంకరణలో వినాయక స్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. శనివారం పర్వదినం కావడంతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అష్టోత్తర శతనామావళి, వివిధ రకాల పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. కూరగాయలతో అలంకరించిన గణేషుడు అందరిని ఆకర్షించాడు. ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామాలలోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడానికి శోభాయాత్రగా సమీప కృష్ణ నదికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ సంగయ్య, కొప్పురావూరి సుబ్రహ్మణ్యం, మారం ప్రసాదరావు, నకరికంటి గురునాథం, భోజన పల్లి ప్రసాదరావు, చెక్కా గోపి, నకరికంటి శ్రీనివాసరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గుండె నొప్పి అనేది ప్రస్తుతం సర్వసాధారణంగా మారింది.వయసుతో తేడా లేకుండా చిన్న పెద్ద అందరికీ గుండె నొప్పి అనేది వస్తుంది. గుండె నొప్పి రాగానే హార్ట్ ఎటాక్ అని అనుకోవద్దు. సాధారణంగా గుండె నొప్పి రాగానే ఎవరైనా భయపడేది హార్ట్ ఎటాక్ వచ్చిందని భయపడుతూ ఉంటారు. ఒకవేళ అది కాకపోవచ్చు. ,అవ్వవచ్చు ఇది ఆసరాగా తీసుకొని వైద్య వ్యాపారం చేసే వైద్యులు అడ్డగోలుగా డబ్బులు రోగుల వద్ద లాగుతున్నారు.

*- నల్లగొండ -సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి)*



# గుండె నొప్పి వస్తే ఎటుపోవాలే?

## ప్రభుత్వాస్పత్రుల్లో కార్డియాలజిస్టులు ఏరి?

**ఇదే అదునుగా భావించి దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు**

**పట్టించుకోని ప్రభుత్వ వైద్య ఉన్నతాధికారులు**

**ఇబ్బంది పడుతున్న సాధారణ ప్రజలు**

నల్లగొండ -సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి) :గుండె నొప్పి వస్తే ఎవరైనా ముందుగా చేసేది అందుబాటులో ఉన్న ఆస్పత్రికి వెళుతుంటారు. ఈ అత్యవసరాన్ని ప్రయివేటు ఆస్పత్రులు ఆదాయ వనరుగా మార్చుకుంటున్నాయి. ప్రభుత్వాస్పత్రుల్లో కార్డియాలజిస్టులు, పూర్తి స్థాయి గుండె వైద్య సౌకర్యాలు అందుబాటులో

- మిగతా 2లో..

# ఎవరైతే నాకేంటి!

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మర్రిగూడ తాసీల్దార్?

**హైకోర్టు, కలెక్టర్ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తున్న వైనం**

**కలెక్టర్ ఆమోదం తెలిపిన ఫైలును సైతం రిజెక్ట్ చేస్తానని వేధింపులు**

**కలెక్టర్ ఈ ఫైల్ ఆపమన్నారంటూ ముఖం చాటుతున్న తాసీల్దార్**

**1632 /2002 డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంటుకు మద్దతు పలుకుతూ రైతుకు అన్యాయం**

**ఈ ఫైల్ కు సంబంధం లేని 0-20 గుంటల భూమి చేస్తేనే ఫైల్ కంప్లీట్ చేస్తా**

జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ భూ వివాదాల్లో అక్రమంగా జోక్యం చేసుకుంటూ రైతులకు తీవ్ర అన్యాయం చేతున్నారు రైతు ఆవేదన వివరాల ప్రకారం కొండూరు గ్రామానికి చెందిన ఈద మారయ్య తండ్రి లింగయ్య సర్వే నంబర్ 182 లోని 3ఎకరాల భూమిని 1993లోనే ( డాక్యుమెంట్ నెం . 1689/1993) కొనుగోలు చేశారు.



నల్లగొండ -సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : రికార్డుల్లో క్లెరికల్ పొరపాటు: రిజిస్ట్రేషన్ 182 సర్వే నంబర్‌లో జరిగితే, రెవెన్యూ అధికారులు పొరపాటున రోర్ ( ఆరోవర్ 1బి ) మరియు పహాణీలలో సర్వే నంబర్ 183 గా నమోదు చేశారు. సర్వే ఢ పొసెషన్: రెవెన్యూ అధికారుల సర్వే ప్రకారమే ఈ భూమి పూర్తిగా మారయ్య స్వాధీనంలో (కబ్జా) ఉందనేది

- మిగతా 2లో..

# గుండె నొప్పి వస్తే ఎటుపోవాలే?

మొదటి పేజీ తరువాయి

లేకపోవడంతో కొన్ని ప్రయివేటు ఆస్పత్రుల దోపిడీకి అడ్డ లేకుండా పోయింది. గుండె పరీక్షల పేరుతో రోగి నుంచి వేలాది రూపాయలు గుంజుతున్నారు. ఒక పరీక్ష తర్వాత మరో పరీక్ష.. ఓపీ ఫీజు నుంచి 2డీఈకో, టీఎంటీ, ట్రోపోనిస్ వరకు ఖర్చు పెరుగుతుండగా.. యాంజియోగ్రామ్ అవసరమైతే బిల్లు మరింత భారమవుతోంది. ప్రభుత్వ వైద్యం బలహీనంగా ఉండటం.. ఈ పరిస్థితులు ప్రయివేటుకు 'అవకాశం'గా మారుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




### ఆసరాగా మార్చుకుంటున్న ప్రైవేటు ఆసుపత్రులు

ఛాతిలో నొప్పి, ఆయాసం, చెమటలు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాల్సి. ముఖ్యంగా గుండెపోటు అనుమానం ఉన్నప్పుడు ప్రతి నిమిషమూ విలువైనదే. దీంతో రోగి, కుటుంబ సభ్యులు ఖర్చు గురించి ఆలోచించకుండా వెంటనే దగ్గర్లోని ఆస్పత్రికి పరుగులు తీస్తారు. ఈ అత్యవసర పరిస్థితినే కొందరు ప్రయివేటు ఆస్పత్రుల నిర్వాహకులు

### ప్రయివేటు ఆస్పత్రుల్లో దోపిడీ

నిర్ణయించాల్సిందే. కానీ ప్రయివేటు ఆస్పత్రుల్లో కాసుల కోసం అవసరం లేని పరీక్షలను కూడా చేయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటివి రోజుకు అనేక ఫిర్యాదులు వస్తున్నా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

### ప్రభుత్వంలో పరికరం ఉన్నా నిరుపయోగం

నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో 2డీఈకో పరికరం ఉన్నప్పటికీ వినియోగంలో లేదు. కార్డియాలజీ నిపుణుల కొరతతో దాని పూర్తి స్థాయి స్థాయి వినియోగంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రిలోనే అవసరమైన గుండె పరీక్షలు, నిపుణుల సలహా అందుబాటులో ఉంటే ప్రయివేటు ఆస్పత్రుల గడప తొక్కాల్సిన అవసరం తగ్గుతుందని పలువురు సూచిస్తున్నారు. తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### పరీక్షల పేరుతో వేలల్లో బిల్లు

నల్లగొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో వివరాల ప్రకారం.. కార్డియాలజీ ఓపీకి రూ.550, ఈసీజీకి రూ.300, 2డీఈకోకు రూ.1,500, టీఎంటీకి రూ.1,600, ట్రోపోనిన్ పరీక్షకు రూ.1,600 వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. యాంజియోగ్రామ్ అవసరమైతే సుమారు రూ.16 వేల వరకు ఖర్చవుతోంది. ఒక్కో పరీక్షకు ఒక్కో లెక్క.. అత్యవసర పరిస్థితుల్లో అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి, చేతిలో ఉన్న నగదు మొత్తాన్ని ఆ కుటుంబం ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రతి రోగికీ అన్ని పరీక్షలూ అవసరం ఉండదు. రోగి పరిస్థితిని బట్టి వైద్యుడు

### మంత్రి చొరవ చూపరా?

గుండెపోటు అనుమానం ఉన్న రోగికి ప్రాథమిక పరీక్షలు చేసి.. పరిస్థితి విషమంగా ఉంటే హైదరాబాద్కు రిఫర్ చేయడం సాధారణమవుతోంది. కానీ అత్యవసర సమయంలో రోగిని తరలించడానికి పట్టే సమయం ప్రాణంపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. జిల్లా స్థాయిలోనే కార్డియాలజీ నిపుణుడు, అత్యవసర మానిటరింగ్, అవసరమైన పరీక్షలు, చికిత్స అందుబాటులో ఉంటే రోగులకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ విషయంలో జిల్లా మంత్రి చొరవచూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

### పరీక్షల పేరుతో దోపిడీ

వేలాది రూపాయల భారం ఓపీ నుంచి యాంజియోగ్రామ్ వరకు.. ప్రతి దశలోనూ వసూళ్లే.. ప్రభుత్వ ఆస్ర్పతిలో అన్ని సౌకర్యాలు కల్పించడంలో మంత్రి, అధికారులు చొరవచూపకపోవడం వల్ల రోగులు మండిపడుతున్నారు. ప్రయివేటు ఆస్పత్రికి వెళ్లిన పేద కుటుంబానికి మొదట ఎదురయ్యేది ప్రాణభయం కంటే పరీక్షలకు అయ్యే ఖర్చు ఎక్కువగా భయాన్ని ఇస్తోంది.

# ఎవరైతే నాకేంటి!

మొదటి పేజీ తరువాయి

నిరూపణ అయ్యింది. హైకోర్టు ఆదేశాలు ఒ 2020 ప్రొసీడింగ్స్: ఈ పొరపాటు సవరణపై హైకోర్టు డబ్ల్యూ పి నెంబర్ . 5471/2020) ఆదేశాల మేరకు, అప్పటి ఎమ్మార్వో విచారణ జరిపి 28.08.2020న ప్రొసీడింగ్స్ ( నెం . బి /383/2020) ఇచ్చారు. 2024 ఎమ్మార్వో ఇండార్స్‌మెంట్: 2024 లో ఎమ్మార్వో విచారణ చేసి "ధరణిలో సరైన ఆప్షన్లు వచ్చిన వెంటనే మీ 182 సర్వే నంబర్ భూమి మీ పేరిట చేస్తాం" అని లిఖితపూర్వకంగా ఇండార్స్‌మెంట్ ఇచ్చారు. సదరు భూమికి సంబంధించి భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోగా (రిపోర్ట్ నెం . 2600032170), జిల్లా కలెక్టర్ గారు పరిశీలించి 24-07-2026న 'ఆమోదం తెలుపుతూ' ఉత్తర్వులు జారీ చేశారు. అదే రోజున పాత రైతుల పేర్ల ఆన్‌లైన్ డిలీషన్ ప్రక్రియ కూడా పూర్తయింది. 24.07.2026 డిలీషన్ ఒ ఆర్ఎస్ఆర్ వ్యత్యాసం: జూలై 24, 2026న ఆన్‌లైన్‌లో డిలీషన్ ప్రక్రియ పూర్తయింది. అయితే సర్వే నంబర్ 182 లో ఆర్ ఎస్ ఆర్ రికార్డుల ప్రకారం 3 గుంటల భూమి ఎక్కువ చూపించినందు డిలీట్ అయిన భూమి సాంకేతిక సమస్యతో నాకు ఆన్‌లైన్ ఎక్కలేదు.అయితే, రికార్డులను నా పేరిట ఆన్‌లైన్ చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేయడంలో ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాసు కావాలనే ఆలస్యం చేస్తున్నారు. 07-09-2026 ప్రజావాణిలో కలెక్టర్ గారు ఆర్‌డీఓను ఆదేశించగా, 15-09-2026న ఆర్‌డీఓ వద్దకు వెళ్లి విన్నవించాను. ఆర్‌డీఓ తహసీల్దార్‌కు వివరణ కోరగా ఈ ఫైల్ ను రిజెక్ట్ చేయమని కలెక్టర్ చెప్పారు అని "ఎమ్మార్వో చెప్పారు అంతేకాకుండా, ఈ ఫైల్ కు సంబంధం లేని సంబంధం లేని 181 సర్వే నంబర్ లోని 20 గుంటల భూమిని వేరే వారికి ఇస్తేనే ఈ ఫైల్ వారం రోజులలో చేస్తానని, లేదంటే రిజెక్ట్ చేస్తానంటూ ఎమ్మార్వో అక్రమ ఒత్తిళ్లకు గురిచేస్తున్నారు. పైగా డిలీట్ అయిన పాత రైతుల చేత మళ్లీ అప్లికేషన్లు దాఖలు చేయిస్తూ కుట్రలు పన్నుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ ఫైలుకు రేటు నిర్ణయించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఆమోదించిన ఫైలు ప్రకారం తన భూమిని ఆన్‌లైన్ ఎక్కించి పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని, కలెక్టర్ ఆర్డర్లనే లెక్కచేయకుండా అక్రమాలకు పాల్పడుతున్న తహసీల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈద మారయ్య డిమాండ్ చేశారు.


రైతు మారయ్య



## తంగడపల్లిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 19(మనం న్యూస్) : డీఎస్పీ పి.మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.మన్మథకుమార్ ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామం నుంచి సాయుధ బలగాల పోలీస్ సిబ్బందితో తంగడపల్లి చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మన్మథకుమార్ మాట్లాడారు. వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసులకు సూచించారు. ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలు శాంతిభద్రత వాతావరణంలో జరిగేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు తెలియజేశారు.





## అన్నారం బస్టాండ్ మహాగణపతి వద్ద అన్నదానం

తుంగతుర్తి : సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని బస్టాండ్ వద్ద వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన మహాగణపతి మండప ప్రాంతంలో బస్టాండ్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వారి ఆశీస్సులతో శనివారం వితరణగా మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు మండపంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి వందలాదిమందికి పైగా భక్తులు తరలివచ్చి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అన్న, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అన్నదానం మహాదానం..... భక్తితో చేసే సేవే నిజమైన సేవ అనే భావనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాతలకు, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి కృపాకటాక్షాలు గ్రామంలోని ప్రతి కుటుంబంపై ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో ,సుఖసంతోషాలతో గ్రామం పరిడవిల్లాలని మనసారా కోరుకుంటున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వీరమల్ల మహేష్ ,తన్నీరు మమత ,బింగి వెంకటేష్, ఇరుగు సురేష్, వెలిశాల శ్రీలత ,నల్లమాస శివ,మామిడి స్వాతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద అన్నదానం



నేరేడుచర్ల సెప్టెంబర్ 19 మనం న్యూస్ : అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డిలు అన్నారు. శనివారం నేరేడుచర్ల లోని ఎస్ ఆర్ కె రెసిడెన్సీలో గణపతి నవరాత్రి ఉత్సవాల 6వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు అంటే కేవలం భజనలు, పూజలకే పరిమితం కాకుండా భక్తులకు ఒక్కరోజు అన్నదానం చేయడమంటే సాక్షాత్తు పరమశివుడికి నైవేద్యం పెట్టినట్లేనని అన్నారు. అలాంటి సాంప్రదాయాన్ని ప్రతి ఏడాది ఎస్ఆర్ కె రెసిడెన్సి వాసులు కొనసాగించడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రశాంతమైన పండగ వాతావరణంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి సుమారు 2 వేల మంది భక్తులు తరలిరాగా సంతృప్తిగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అపార్ట్మెంట్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోనగిరి అంజయ్య,చిత్తనూరు రామకృష్ణ,అరిబండి కిరణ్ కుమార్, సుంకరి క్రాంతి కుమార్,కందిబండ హరిప్రసాద్,యీగా శ్రీనివాస రావు,రాచకొండ శ్రీనివాసరావు, రావులపల్లి రోశయ్య, చౌడిశెట్టి వెంకట సూర్యనారాయణ, కురువెళ్ల రవి, శ్రీరామ్ తరుణ్, వేమూరు నరేందర్, యేచూరి శేఖర్, దేవరశెట్టి చిన్న వెంకటేశ్వర్లు, శ్రీరామ్ సత్యనారాయణ, జగిని శ్రీను, కందిబండ కిరణ్, కుంకు శ్రీనివాస్, ఆండికా రామోజీ, శానం నరసయ్య, గరిణె కామేశ్వరరావు, కర్నాటి ఆదినారాయణ, గుండా శ్రీను, కట్టమూరి మధు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

### మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంపై సిపిఐ ఆధ్వర్యంలో భగ్గుమన్న మూడో వార్డు ప్రజలు



చండూరు, సెప్టెంబర్ 19 మనం న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో గత మూడు నెలలుగా తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట వార్డు ప్రజలతో కలిసి ఖాళీ బిందెలతో వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా నలపరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని 3వ వార్డు ప్రజలకు గత మూడు నెలల నుంచి చుక్క నీరు రాక అల్లాడిపోతున్నారని మండిపడ్డారు. నిత్యం అవసరమైన తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు కిలోమీటర్ల కొద్దీ నడవాల్సి వస్తోందని, లేదా ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయించి వేల రూపాయలు వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా కుంభకర్ణ నిద్ర వీడి వెంటనే యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ల మరమ్మతులు చేపట్టి, తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడకపోతే ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నాయకులు, వార్డు ప్రజలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని మున్సిపల్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# వినాయకునికి పూజలు నిర్వహించిన మల్లికార్జున స్కూల్ యాజమాన్యం

చౌటుప్పల్, సెప్టెంబర్ 19(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలోని 13వ వార్డులో అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకునికి శనివారం పట్టణకేంద్రంలోని మల్లికార్జున హైస్కూల్ యాజమాన్యం మారపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు లక్ష్మీదేవి, బాలగోని కవిత, రజిత, శృతి, అభ్యుదయ యూత్ అధ్యక్షులు చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కల్లెం నాగరాజుగౌడ్, ప్రధానకార్యదర్శి వరకాల జయరామ్‌గౌడ్, చెరుకు శ్రీనివాస్‌గౌడ్, తొర్పునూరి రవిగౌడ్, ఉప్మాగుల వెంకటేశ్‌గౌడ్, తొర్పునూరి సాయిగౌడ్ పాల్గొన్నారు.





# చేయూత పింఛన్ లబ్ధిదారులకు అలర్ట్

### నెల 25 వరకు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్

### మధ్యవర్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### దరఖాస్తుదారులు మోసపోవద్దని మున్సిపాలిటీ అధికారులు హెచ్చరిక

చండూరు: సెప్టెంబర్ 19 మనం న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలో చేయూత పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. వెరిఫికేషన్ అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వచ్చి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేస్తున్నారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ తేది: 25.09.2026 శుక్రవారం వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ ఇంటి వద్ద అందుబాటులో ఉండి, వెరిఫికేషన్‌కు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం సూచించారు.ముఖ్యంగా ప్రజలు మధ్యవర్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వెరిఫికేషన్ చేయిస్తామని, పింఛన్ మంజూరు చేయిస్తామని లేదా దరఖాస్తు త్వరగా పూర్తిచేస్తామని చెప్పే వ్యక్తులకు ఎలాంటి డబ్బులు ఇవ్వవద్దు. డబ్బులు ఇచ్చి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ కు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే నేరుగా చండూరు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# బాలల హక్కులు,రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

నాగారం,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల చట్టాలు,హక్కులు మరియు రక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాలల హక్కులు, బాలలపై జరిగే వివిధ రకాల దోపిడీ నుంచి రక్షణ,బాల్య వివాహాల నిషేధం,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పోక్సో పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగుల్ మీరా మాట్లాడుతూ, బాలలు సురక్షితమైన వాతావరణంలో విద్యను అభ్యసించే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. బాలలపై ఎలాంటి వేధింపులు,హింస లేదా అన్యాయం జరిగినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ సహాయ వ్యవస్థలు మరియు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థులకు వివరించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా విద్యార్థులు తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు, ఇతర బాలల రక్షణకు కూడా సహకరించగలరని పేర్కొన్నారు. ఈర్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు,జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ శోభారాణి,సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు, ఉపాధ్యాయులు లింగరాజు,రవి,సోమ సుందర్, సాధన,కృష్ణ ,రాధా, హసీనా,సుమారాణి, నాగరాజు,వీరన్న,అశోక్, పిడి మహేష్,కళింగయ్య, మహేష్,నరేష్,వెంకన్న, వెంకటరమణ,సాయి సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## గొర్రెల మార్కెట్ యార్డును సందర్శించిన జీఎంపీఎస్ నాయకులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 19(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గొర్రెల మార్కెట్ యార్డును శనివారం గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా మాట్లాడారు. మార్కెట్ యార్డు నిర్మాణం పూర్తయినప్పటికీ నిరుపయోగంగా ఉందని తెలిపారు. గొర్రెల పెంపకందారుల సంఘానికి నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి కొండె శ్రీశైలం, అధ్యక్షులు భీమనగోని బాలరాజు, మున్సిపల్ కన్వీనర్ గుణమోని అయిలయ్య, గజ్జి పాండు, యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

## పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా ఈద్దుల మస్తాన్‌బాబు



చౌటుప్పల్, సెప్టెంబర్ 19(మనం న్యూస్) : చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్‌పర్సన్‌గా ఈద్దుల మస్తాన్‌బాబు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సహకార అధికారి కె.నాగార్జున ఈద్దుల మస్తాన్‌బాబు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పర్సన్ ఇన్‌ఛార్జీ కమిటీ డైరెక్టర్లుగా పర్నె శివారెడ్డి, బొబ్బిళ్ల రాజేందర్, సుర్కంటి లక్ష్మమ్మ, నల్ల నరేందర్‌రెడ్డి, జక్కిడి వెంకట్‌రెడ్డి, రావుల స్వామి, ఎర్ర పెంటయ్య, పానుగోతు లచ్చీరామ్, గుర్రం మనోహర్‌రెడ్డి, మల్కాపురం సుగుణమ్మ, మేకల దేవేందర్‌రెడ్డి, బత్తుల శ్రీహరి ఎన్నికయ్యారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.సురేశ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిప ల్ వైస్‌చైర్మన్ గోశిక వినయ్‌కుమార్, కార్యదర్శి వై.రమేశ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.





## గణనాథుడికి గుజ్జ యుగంధర్ రావు పూజలు

తుంగతుర్తి : సెప్టెంబర్ 19,( మనం న్యూస్) : తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ జాంబవంత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 30 వ, గణేష్ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా విగ్రహ దాత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గొపగాని రమేష్ గోపగాని శ్రీను, బొంకురి శ్యాంసుందర్, ఉప్పల నాగమల్లు,గోపగాని వెంకన్న బొంకూరి మధు, బొజ్జ సాయికిరణ్, నల్లబెల్లి వెంకటేష్ జాంబవంత యూత్ క్లబ్ అధ్యక్షులు బొంకురి రాజు, కమిటీ సభ్యులు తడకమళ్ళ మల్లికార్జున్, కొండ విజయ్,తడకమళ్ళ సురేష్, బొంకూరి భాను, బొంకూరి సాయి, బొంకురి శివ, గడ్డం నితిన్, పోలేపాక కృష్ణ , బొంకూరి అక్షయ్, వంటల భరత్, శ్రీకాంత్, బన్నీ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


### ఈఎల్‌వీ ఫౌండేషన్ భాస్కర్ ఆధ్వర్యంలో

## చౌటుప్పల్‌లో మెగా జాబ్ మేళా

**ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఇరుగదిండ్ల భాస్కర్**



చౌటుప్పల్, సెప్టెంబర్ 19(మనం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని వీవీఆర్ గార్డెన్‌లో శనివారం ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈఎల్‌వీ ఫౌండేషన్ చైర్మన్ డా:ఇరుగుదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేళాకు 75కు పైగా కంపెనీలు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. 3000 మంది అభ్యర్థులు హాజరు కాగా 500 మందికిపైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. వివిధ ప్రైవేట్ సంస్థలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేశారు. యు-వతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈఎల్‌వీ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఈఎల్‌వీ.భాస్కర్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఈఎల్‌వీ.భాస్కర్ టీమ్ పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు.. అన్నదానం

బీబీనగర్: సెప్టెంబర్19, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని ఇస్రాయిపల్లి కుంట్లకు చెందిన హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీబీనగర్ మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత-- పింగల్ రెడ్డి దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి లతో కలిసి హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, హనుమాన్ యూత్ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

**చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సర్పంచ్ జేతు నాయక్**



పెన్ పహాడ్ సెప్టెంబర్ 19 (మనం న్యూస్): విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని,చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గ్రామ సర్పంచ్ నునవత్ జెతు సూపర్వైజర్ కోట సరిత అన్నారు. శనివారం మండల పరిధిలో దుబ్బతండాలోనీ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ దీరావత్ బుజ్జమ్మ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.అన్నారు అంగన్వాడి సేవలను గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేతు నాయక్ , ఉప సర్పంచ్ నునావత్ ప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రజిని, అంగనవాడి ఆయా.హస్లి, గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు...



## జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం

మాడుగులపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మాడుగులపల్లి మండలానికి చెందిన పత్రికా విలేకరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ మాడుగులపల్లి మండల అధ్యక్షుడు షేక్ రసూల్, ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల విలేకరులు బొంగరాల శ్రీనివాస్, బొంగరాల చక్రపాణి, గంట రవి, పెరమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పొలాలకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలి



ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 19 మనం న్యూస్ : మండలంలో వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండా వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇవ్వాలని, ఆత్మకూర్ ఎస్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శనివారం సూర్యాపేట–దంతాలపల్లి రహదారి నెమ్మికల్ లో రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నా ప్రభుత్వం మాత్రం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. వర్షాలు లేక పంటలు దెబ్బతింటున్న సమయంలో కనీసం బోర్ల కింద సాగు చేసుకుంటున్న రైతులకైనా నిరంతర విద్యుత్ అందించి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బోర్ల కింద నాట్లు వేసిన రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో నీరు అందక నాటుపెట్టిన వరి పొలాలు కళ్లముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు చేతికొచ్చే దశలో విద్యుత్ కొరతతో రైతులు నష్టపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఎండిపోయిన ప్రతి ఎకరా పంటకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.కరువు ప్రభావిత గ్రామాలను గుర్తించి ప్రత్యేక బృందాలతో పంట నష్టం అంచనా వేయాలని, తాగునీరు, పశువులకు నీరు, పశుగ్రాసం వంటి అత్యవసర ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అవిరే అప్పయ్య, దండ శ్రీనివాస్ రెడ్డి, గుండు చిన్న లింగయ్య, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి,యాతాకుల వెంకన్న, మూల విజయ్ రెడ్డి, రేడిగుంట్ల రవి, రాచకొండ సైదులు,నూకల గిరి ప్రసాద్ రెడ్డి ,యాతాకులమల్లయ్య,మోర పాక విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



## టీజీఎస్ డబ్ల్యూ ఆర్డిసి మహిళా ఐసీటీకి కబడ్డీ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం

నల్గొండ–సెప్టెంబర్ 19( మనం ప్రతినిధి) : తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నల్గొండ విద్యార్థినులు ఐసిటి కబడ్డీ టోర్నమెంట్ 2026–27లో ప్రథమ స్థానం సాధించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. ఈ టోర్నమెంట్ 2026 సెప్టెంబర్ 17, 18 తేదీల్లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎంజియు)లో నిర్వహించబడింది. నల్గొండ కబడ్డీ జట్టు టోర్నమెంట్ అంతటా అద్భుతమైన క్రీడాస్ఫూర్తి, సమన్వయం, పట్టుదల మరియు జట్టు కృషిని ప్రదర్శించి విజయం సాధించింది. ఈ విజయవంతమైన జట్టుకు కెప్టెన్ ఎం. అభినయ శ్రీ నాయకత్వం వహించారు. జట్టు సభ్యులు జె. స్వాతి, బి. అక్షయ, పి. మంజుల, మాధురి, నందిని, లహరి, ఈ. అఖిల, వర్షిత, హిమ బిందు, చ. అఖిల మరియు సల్మా బేగం. ఈ విజయానికి మరో ప్రత్యేకతగా, కెప్టెన్ ఎం. అభినయ శ్రీ ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు, తద్వారా కళాశాలకు మరింత గుర్తింపు లభించింది.టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతి కాజా అల్తాఫ్ హుస్సేన్ విజేత జట్టును పతకాలతో సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పవిత్ర వాణి కర్ర, వైస్ ప్రిన్సిపాల్ ఎ. మానెమ్మ, అలాగే అధ్యాపకులందరూ విజేతలుగా నిలిచిన కబడ్డీ జట్టును పతకాలతో సత్కరించి, విద్యార్థినులను వారి విశిష్ట విజయానికి అభినందించారు. క్రీడాకారిణుల అంకితభావం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి మరియు క్రీడాస్ఫూర్తిని వారు ప్రశంసించి, విశ్వవిద్యాలయ మరియు ఉన్నత స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని ప్రోత్సహించారు.

# ఎన్జీ కళాశాలలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్, పోటీలు



నల్లగొండ –సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : చారిత్రక, పర్యాటక, సాంస్కృతిక రంగాలపై యువత, ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్‌తో పాటు వివిధ పోటీలు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెరిటేజ్ వాక్, పాటల పోటీలు, డాన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, రీల్స్, షార్ట్ ఫిల్మ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 2047 నాటికి వికసిత్ భారత్, రైజింగ్ తెలంగాణ లక్ష్యాల సాధనలో భాగంగా పర్యాటక, చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో పర్యాటక రంగాన్ని భాగస్వామ్యం చేయడానికి విద్యార్థులు, యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్, సభ్యులు తమ వంతు కృషి చేయాలని అన్నారు. కళాశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. హెరిటేజ్ వాక్‌లో భాగంగా ఛాయా సోమేశ్వరాలయం, క్లాక్ టవర్, చర్చి, లతీఫ్ సాహెబ్ గుట్ట తదితర చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. కార్యక్రమంలో నల్లగొండ టూరిజం ఇన్‌చార్జ్ మహమ్మద్ అక్బర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సుమారు 40 పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఇంకా గుర్తించాల్సిన చారిత్రక, పర్యాటక ప్రదేశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. పర్యాటక రంగంపై ఎన్జీ కళాశాల విద్యార్థులు చూపిస్తున్న ఆసక్తిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ నర్సింగ్ కోటయ్య, బాటనీ లెక్చరర్ కృష్ణ, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్.కె. హబీబ్, కె. శివరాణి, శిరీష, యువ టూరిజం క్లబ్ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన అధికారులు..

# తీరిన తండా తాగునీటి కష్టాలు

**ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన అధికారులు..**

**తీరిన తండా తాగునీటి కష్టాలు**

**పందిరిగుండుతండా దాహార్తికి ఎమ్మెల్యే బాలునాయక్ చెక్**

**తండా తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే బాలునాయక్ తక్షణ స్పందన**

**బాలునాయక్ చొరవతో పందిరిగుండుతండాకు నీటి సరఫరా**

**తాగునీటి కోసం ఎదురుచూపులకు తెర.. పందిరిగుండుతండాకు నీరు**

**ఎమ్మెల్యే బాలునాయక్ చొరవతో పందిరిగుండుతండాకు తాగునీరు**

**సమస్యపై వెంటనే స్పందన.. అధికారులను రంగంలోకి దించిన ఎమ్మెల్యే**

**పెండ్లిపాకుల రిజర్వాయర్ నుంచి నీటి తరలింపు.. బోర్ల ద్వారా సరఫరా**



నేరేడుగొమ్ము, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం పందిరిగుండుతండాలో నెలకొన్న తాగునీటి సమస్యపై దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వెంటనే స్పందించారు. తండాలో తాగునీటి ఇబ్బందుల విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు పందిరిగుండు తండాకు చేరుకుని సమీపంలోని పెండ్లిపాకుల రిజర్వాయర్ నుంచి మొండి కట్టల చెరువులో ఏర్పాటు చేసిన బావిలోకి నీటిని తరలించారు. అనంతరం అక్కడి నుంచి బోర్ల సహాయంతో పందిరిగుండు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాంతాలకు నీటిని సరఫరా చేశారు. దీంతో తండావాసులకు తాగునీరు అందుబాటులోకి వచ్చింది.



**సమస్యపై వెంటనే స్పందన**

తాగునీటి సమస్యను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే బాలునాయక్ అధికారులను అప్రమత్తం చేసి, క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడంతో సమస్య త్వరగా పరిష్కారమైందని గ్రామ-స్తులు హర్షం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు: సర్పంచ్, గ్రామస్తులు**

పందిరిగుండుతండా సర్పంచ్, గ్రామ-స్తులు మాట్లాడుతూ.. తమ తాగునీటి సమస్యను ఎమ్మెల్యే బాలునాయక్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించారని తెలిపారు. అధికారులను తండాకు పంపించి నీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే తక్షణమే చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. సమస్యను త్వరగా పరిష్కరించి తాగునీరు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**సమస్య పునరావృతం కాకుండా చర్యలు: అధికారులు**

సంబంధిత అధికారులు మాట్లాడుతూ పందిరిగుండుతండాలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల మధ్య సమన్వయంతో నీటి సరఫరాను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇకపై తాగునీటి సమస్య పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలో నీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.





## గణనాథుడి మండపం వద్ద అన్నప్రసాద వితరణ

బీబీనగర్: సెప్టెంబర్19, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీబీనగర్ మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, బాబు జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## పోషకహార ఆహార లోపాన్ని నివారించడానికే పోషక అభియాన్

**- తాసిల్దార్ ఉమ.. - చారకొండలో 9వ పోషక మాసం**

చారకొండ,సెప్టెంబర్19(మనం న్యూస్) : పోషకాహార లోపాన్ని నివారించడానికే పోషక అభియాన్ అని తాసిల్దార్ ఉమా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పోషక అభియాన్ 9వ పోషక మాసం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు,పిల్లల తల్లులు కౌమర బాలికలాలో పోషకాహార లోపాన్ని(రక్తహీనత) తగ్గించడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పిల్లలు ఎదుగుదల,బరువు తగ్గుట,మహిళలు కౌమర బాలికల రక్తహీనత శాతాని తగ్గించడానికి పోషక అభియాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పాలిచ్చేతరులకు సరైన పౌష్టికాహారం అంగన్వాడీల ద్వారా అందే విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేసరి మల్లేష్,ఎంపీడీవో శంకర్ నాయక్,ఎంపీఓ నారాయణ,ఏపీఎం శ్రీనివాసులు,జిహెచ్ఎం భగవాన్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్,వైద్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.